తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT






సంపుటి: 1 సంచిక: 35 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ బుధవారం 4-9-2024 వెల: 5/రూ -




# మాది చేతల ప్రభుత్వం

- నేను రాసిన లేఖపై కేంద్రం ఇంకా స్పందించలేదు
- ఆక్రమణల వల్లే వరదల విపత్తు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల ప్రయారం కూల్చివేతలు
- కేంద్ర సాయం కోసం ప్రధానిని కలుస్తా
- ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- పువ్వాడ ఆక్రమణలపై హరీష్ స్పందించాలి
- ఖమ్మంలో మీడియాతో సీఎం రేవంత్

ఖమ్మం: విపత్తుల సమయాన గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చినా అమలు చేయలేదని.. తమది చేతల ప్రభుత్వం కావడంతో గత హామీలను అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వరదలతో రూ.5,438 కోట్లు నష్టం జరిగినందున తక్షణమే సాయం చేయాలని ప్రధాని మోదీకి లేఖ రాసినా ఇప్పటివరకు స్పందన రాలేదని తెలిపారు. కేంద్రం స్పందించకున్నా ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని చెప్పారు.మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఇవ్వాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేస్తున్నారని.. తమతో పాటు ఆ పార్టీకీ రాష్ట్రంలో ప్రజలు 8 ఎంపీ సీట్లు ఇచ్చినందున వారు కేంద్రం తరఫున రూ.25 లక్షలు పరిహారం ఇప్పించాలని సూచించారు.


- మిగతా 2వ పేజీలో


# బుడమేరుపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం

- ~కులు కూడా రిపేరు చేయలేదు..
- ఇప్పుడు వారిని తిట్టి ఫలితం లేదు
- ప్రజలకు మేం చేయాల్సినంత సాయం చేస్తాం
- డేంజర్ జోన్ నుంచి బయటపడ్డాం
- ఆందోళన చెందాల్సిన పనిలేదు
- ఇది ఓ విపత్తు.. వరదలు దురదృష్టకరం
- 6.44 లక్షల మందిపై వరద ప్రభావం
- 42 వేల మందికి పునరావాసం
- రెస్క్యూ ఆపరేషన్లకు ఇబ్బంది
- ఉండకూడదనే పర్యటించలేదు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి



అమరావతి: 'ఇది ఒక విపత్తు. ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఈ విపత్తు రావడం దురదృష్టకరం. విపత్తు తలెత్తగానే ప్రభుత్వం సత్వరమే స్పందించి, ఎఫెక్టివ్‌గా పని చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అందరం సహాయ కార్యక్రమాల్లో పని చేస్తున్నాం. చంద్రబాబు వ్యయప్రయాసలకోర్చి పనిచేస్తున్నారు. 72గంటలుగా నిద్ర కూడా లేకుండా అధికారులంతా పని చేస్తున్నారు" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వరదలపై కుంచనపల్లిలోని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'విజయవాడ ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదు. ఒకవైపు వర్షాలు ఎక్కువవ్వడంతో వరదలు పెరిగాయి.


2లో




# హత్యాచారానికి మరణశిక్ష

- హత్యాచారానికి మరణశిక్ష
- బెంగాల్ అసెంబ్లీలో బిల్లు ఆమోదం
- ప్రధాని ఇలాంటి చట్టాన్ని తీసుకురాకపోవడం సిగ్గు పడాల్సిన అంశం: మమత

కోల్‌కతా, సెప్టెంబరు 3: అత్యాచారం, హత్య కేసుల్లో నిందితులకు మరణ శిక్ష విధించేలా రూపొందించిన బిల్లును పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఆమోదించింది. అపరాజిత మహిళ, శిశు(పశ్చిమబెంగాల్ క్రిమినల్ చట్టాల సవరణ) పేరుతో ప్రవేశపెట్టిన ఈ బిల్లును సభ మూజువాణి ఓటుతో ఆమోదించగా.. ముందుగా హామీ ఇచ్చినట్లు బీజేపీ సభ్యులు ఓటింగ్ కోసం పట్టుబట్టలేదు. కేంద్ర చట్టాలు భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస), భారతీయ

# ఆదిలాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు



అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:- అదిలాబాద్ విచ్చేసిన భారీ పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి తో కలిసి తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పెన్గంగా నది బ్రిడ్జిని సందర్శించారు.. నదిలో వరద ఉధృతినీ పరిశీలించారు..అనంతరం రోడ్డుపై వేచి చూస్తున్న మండగడా, కామాయి గ్రామస్తులను కలిసి మాట్లాడారు.. గ్రామస్తులు మంత్రితో తమ సమస్యలను తెలుపుకున్నారు..


- మిగతా 2వ పేజీలో




# ఉద్యోగుల తరపున రూ.100 కోట్లు

- సీఎం సహాయ నిధికి ఒకరోజు వేతనం... ముఖ్యమంత్రికి తీర్మాన ప్రతి అందజేత
- పెన్షనర్ల జేఏసీ రూ.33 కోట్లు

మహబూబాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో ప్రతిఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలని, తమ వంతుగా సీఎం సహాయ నిధికి ఒక రోజు మూల వేతనాన్ని


- మిగతా 2వ పేజీలో


# బాధితులకు బంధువులా బీఆర్ఎస్

- ఆపత్కాలంలో ఓదార్పు.. ముమ్మర సహాయక చర్యలు
- ప్రభావిత ప్రాంతాల్లోనే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, శ్రేణులు
- సర్వం కోల్పోయిన వారికి నిత్యావసర సరుకుల పంపిణీ



హైదరాబాద్: అనుకోని విపత్తుతో ఆగమైపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ బంధువుగా నిలచింది. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, శ్రేణులంతా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే తిరుగుతూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ఆపదగొన్నవారిని ఓదారుస్తూ సర్వం కోల్పోయినవారికి నిత్యావసర సరుకులు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. భారీ వర్షాలు ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట తదితర జిల్లాలను అతలాకుతలం చేశాయి. ఆయా ప్రాంతాల్లో బాధితులకు అండగా నిలవాలని పార్టీ అధిష్ఠానం పిలుపునిచ్చినమేరకు ముఖ్యనేతలు సహా కార్యకర్తలు సైతం కదిలారు.

# మాది చేతల ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఉదయం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి నివాసంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మానుకోట ఎంపీ పోరిక బలరాంనాయక్‌లతో కలిసి సీఎం మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. 'వరదలు, వర్షాలు వచ్చిన సమయంలో మేము ఇళ్లలో కూర్చోలేదు. మా మంత్రులు ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించారు. మేం పర్యటించినప్పుడు ప్రజలు కోపగించుకున్నా ఫర్వాలేదు.. ఓటు వేసిన వారు మమ్మల్ని కాకపోతే ఎవరిని అడుగుతారు.. ఫామ్‌హౌస్‌లో కూర్చున్న వారిని అడగలేరు కదా.. ప్రభుత్వానికి ఉన్న పరిమితుల దృష్ట్యా నష్టంపై అంచనా వేసి శాశ్వత సాయం అందజేస్తాం. కల్వకుంట్ల కుటుంబం దోచుకున్న రూ.లక్ష కోట్లలో రూ.2 వేల కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇస్తే బాధితులకు ఇంకా ఎక్కువ సాయం చేయొచ్చు..'అని సీఎం వ్యాఖ్యానించారు.

'నీళ్లలోకి మనం వెళ్లి ఇళ్లు కట్టుకుంటే నీళ్లు ఇళ్లలోకి వస్తాయి. ఖమ్మంలో అనేక ఆక్రమణలు ఉన్నాయి. హైదరాబాద్‌లో పాత చెరువులు ఆక్రమించుకున్న వారిని వదిలేసి కొత్తగా చెరువులను నిర్మించడం ఎందుకు? కొత్త చెరువులకు భూసేకరణ చేయాల్సి ఉంటుంది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బలోపేతం చేసినట్లు గత ప్రభుత్వం చెప్పింది నిజమే అయితే ఇప్పుడు చెరువులు ఎందుకు తెగుతున్నాయి? మిషన్ కాకతీయ అనేది కమీషన్ కాకతీయ అని గతంలో నాయిని నర్సింహారెడ్డి అసెంబ్లీలోనే చెప్పారు. నాటి ఆ శాఖ మంత్రి హరీశ్‌రావు దీన్ని కమీషన్ కాకతీయగా మార్చారు..'అని సీఎం ఆరోపించారు. 'మున్నేరుపై రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపు అంశంపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తాం. మా ప్రభుత్వం ఏర్పడ్డాక రిటైనింగ్ వాల్ నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించాం. కానీ ఇంతలోనే ఉపద్రవం ముంచుకొచ్చింది. ఇప్పుడు జరిగిన పరిణామాల ఆధారంగా సాంకేతికంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం..'అని రేవంత్ తెలిపారు.





## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు చేయించిన మాజీ సర్పంచ్

చేవెళ్ల: సెప్టెంబర్ 03: (డైలీ రిపోర్ట్) : చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లేదారిలో మూసి వాగు అడ్డంగా ఉంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా పొలాల దగ్గర వరద నీరు వచ్చి చేరుతుంది. పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల ఇబ్బందులను గమనించిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి ఆయన సొంత డబ్బులతో వాగులో పైపులు వేసి రోడ్డు మరమ్మతులు చేయించారు. రోడ్డు మరమ్మత్తులు చేయించిన మాజీ సర్పంచ్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాలకు నష్టపోయిన వాళ్ళని ప్రభుత్వం ఆదుకోవాలి

**బి ఆర్ ఎస్ ఎస్సీ, సెల్ జనరల్ సెక్రెటరీ మర్రివాగు రాజు.....**



**శంకర్పల్లి: సెప్టెంబర్ 2:(డైలీ రిపోర్ట్) :** శంకర్పల్లి మండల బి ఆర్ ఎస్ ఎస్సీ,సెల్ ప్రధాన కార్యదర్శి మర్రివాగు రాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఎందరో పేద ప్రజలు మరియు రైతులు నష్టపోయారని వాళ్ళని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, మర్రి వాగు రాజు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ మోకిలా గ్రామంలో లా పోలోమా విల్లా లో వర్షం సందర్భంగా జలతాండవం చేసింది. అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి వృద్ధులు చిన్నపిల్లలు ఎంతో ఇబ్బంది పడ్డారని ఆయన తెలిపారు. కేవలం ఆ విల్లాలోనే కాకుండా శంకర్పల్లి మండలంలో కూడా ఎందరో రైతుల పంట నష్టం జరిగిందని, పేద ప్రజల ఇండ్లు కూడా కూలిపోయాయని వాళ్లందరికీ ప్రభుత్వం తక్షణమే సహాయం చేసి ఆదుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో కూడా జరిగినటువంటి జలతాండవంలో ఖమ్మం, వరంగల్, తదితర జిల్లాలో ఉన్నటువంటి ప్రజలకు ప్రభుత్వం తక్షణమే సాయం అందించి వాళ్ళని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బుడమేరుపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో అధిక వర్షాలు కురిసి.. వాగుల్లోని నీరు మనవైపు రావడంతో మనకు విపరీతమైన నష్టం జరిగింది. బుడమేరును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. లాకులు కూడా రిపేరు చేయలేదు. ఇప్పుడు వాళ్లను తిట్టడం వల్ల ఉపయోగం లేదు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న మేము మా చేతుల్లో ఉన్నది చేస్తాం. సహాయ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లే పనిలో ఉన్నాం' అని పవన్ అన్నారు. 'అన్నమయ్య డ్యామ్ నిర్వహణను సరిగ్గా చేయకపోవడం వల్ల నష్టపోయాం. భవిష్యత్తులో ఇలాంటివి రాకుండా వరద నివారణ కెనాల్స్ ఏర్పాటు చేయాలన్న దానిపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం. రాష్ట్రంలోని ప్రతి నగరంపై వరదల నివారణకు ప్రత్యేక ఎసెసమెంట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం నీళ్లు తగ్గుముఖం పడుతున్నాయి. నీటి విడుదల 5 లక్షల క్యూసెక్కులకు వచ్చినట్లు విపత్తుల నిర్వహణ సంస అధికారులు వివరించారు. 10 నుంచి 12 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందని ఎవ్వరూ ఊహించలేదు' అని పవన్ వెల్లడించారు.

**42,707 మందికి పునరావాసం**

రాష్ట్రంలో 6,44,536 మంది వరదల వల్ల ఎఫెక్ట్ అయ్యారని, వారిలో 42,707 మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు. 'పంచాయతీరాజ్ శాఖ 262 టీమ్‌లు ఏర్పాటు చేసింది. వరద లేని జిల్లాల్లో సిబ్బందిని.. ప్రభావిత ప్రాంతాలకు పంపించాం. ఇప్పటి వరకు 19 మంది మరణించారు. ఇద్దరి ఆచూకీ దొరకలేదు. 136 పశువులు కనిపించకుండాపోయాయి. 1.72లక్షల హెక్టార్లలో పంటల నష్టం జరిగింది. వరద సాయంలో భాగంలో 188 బోట్లు, 5 హెలికాప్టర్లు ఉన్నాయి. 3 లక్షల ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. ప్రభుత్వం తరఫున 1070, 112, 1800- 4250101 కాల్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. 194 మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి వైద్య సదుపాయం కల్పించాం. ప్రతి రోజూ తమ కాల్ సెంటర్‌కు 700 వందల కాల్స్ వస్తున్నాయి. వారి ఇబ్బందులు వెంటనే పరిష్కరిస్తున్నాం.. తక్కువ సమయంలో ఎఫెక్టివ్‌గా పని చేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి జరగకుండా పని చేస్తాం. డేంజర్ జోన్ నుంచి బయటపడ్డాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సహాయక చర్యల్లో సీఎం నేరుగా పాల్గొంటున్నారు. రాష్ట్ర, జాతీయ విపత్తుల సంస్థల అధికారులు, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు పాల్గొంటున్నారు' అని పవన్ వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 1080 కిలోమీటర్ల రోడ్లు పాడయ్యాయని, 26 జిల్లాలకు రూ.80 కోట్లు కేటాయించామని తెలిపారు. అధికారులంతా రేయింబవళ్లూ సహాయ చర్యల్లో పాల్గొంటున్నారని, చిన్న ప్రాంతాలకు కూడా ఐఏఎస్ అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.

## ఉద్యోగుల తరఫున రూ.100 కోట్లు

ప్రకటించినట్లు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మా రం జగదీశ్వర్, జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని కలెక్టరేట్‌లో ఉద్యోగుల జేఏసీ నాయకులు కలిసి ఒకరోజు మూల వేతన తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల ఒక్కరోజు మూల వేతనం ప్రభుత్వ ఖజానాలో జమయ్యేలా చూడాలని సీఎంను కోరారు. వరద బాధితుల సహాయార్థం రాష్ట్రంలోని ఉద్యోగులందరి తరఫున ఒక రోజు వేతనాన్ని ఇవ్వనున్నట్టు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు రూ.100 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కి అందజేయాలని కోరుతూ మంగళవారం సచివాలయంలో సీఎస్ శాంతికుమారిని కలిసి సమ్మతి పత్రాన్ని అందజేశారు. సీఎస్‌ను కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, నేతలు డాక్టర్ నిర్మల, కె.రాములు, శశిధర్‌రెడ్డి, దర్శన్‌గౌడ్, గోపాల్, అశ్వత్థామరెడ్డి, రమాదేవి, రాబర్ట్ బ్రూస్, మహిపాల్‌రెడ్డి, కె.రామకృష్ణ, ఎస్.రాములు, మహేశ్, తిరుపతి, సంపత్ తదితరులు ఉన్నారు. భారీ వర్షాలతో అతలాకుతలమైన ప్రజలను ఆదుకునేందుకు ఒకరోజు మూలవేతనం ఇవ్వా లని నిర్ణయించినట్లు తెలంగాణ ఉద్యోగు ల సంఘం తెలిపింది.

# ఆదిలాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు



(మొదటి పేజీ తరువాయి)



కామాయ ప్రజలు తమకు రోడ్డు సౌకర్యం కావాలని, మాండగడా ప్రజలు పంట నష్టపోయిన రైతులకు పంట నష్టం అందించాలని కోరారు.. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం అన్ని వేళల ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.. జిల్లా అధికార యంత్రంగాన్ని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు.. సర్వే చేసి వరదల వల్ల నష్టపోయిన పంటల వివరాలు సేకరించాలని ఆదేశించారు..పంట నష్టపోయిన భాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు...

## హత్యాచారానికి మరణశిక్ష

(మొదటి పేజీ తరువాయి)

నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎసఎస), చిన్నారులపై అత్యాచారాల నిరోధక చట్టం(పోక్సో)లో తగు సవరణలు చేయాల్సిందిగా ఈ బిల్లు సూచిస్తోంది. ముఖ్యంగా.. హత్యాచారాలు, అత్యాచారాలతో బాధితురాలి మానసిక స్థితి దెబ్బతినేలా చేసే నిందితులకు మరణ శిక్ష విధించాలని అపరాజిత బిల్లు స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి. కాగా, సభలో బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ బీజేపీ నేతలపై విరుచుకుపడ్డారు. "మా ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు తరహాలో.. ప్రధాని మోదీ చట్టాన్ని తీసుకురాకపోవడం సిగ్గుపడాల్సిన అంశం. ఈ బిల్లును హుందాగా ఆమోదించాల్సిందిగా గవర్నర్‌ను కోరుతున్నాను. సభలో విపక్ష నేత(బీజేపీ) కూడా గవర్నర్ ఈ బిల్లును పెండింగ్‌లో పెట్టకుండా, వీలైనంత త్వరగా ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఘటనలో సీబీఐ న్యాయం చేయాలని ఆమె కోరారు. "ఆర్‌జీ కర్ హత్యాచారం ఘటనపై వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీ సభ్యులు, నేతలు.. ఉన్నావ్(ఉత్తరప్రదేశ్) ఉదంతంపై ఎందుకు నోరు మెదపలేదు?" అని ఆమె నిలదీశారు. ఉన్నావ్ కేసులో నిందిత చట్ట సభ్యుడిని పూలమాలలతో సత్కరించడం సిగ్గుపడే విషయమంటూ మండిపడ్డారు.

## బాధితులకు బంధువులా బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

వరదబాధిత ప్రాంతాలకు హైదరాబాద్ నుంచి మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నేతలు ఖమ్మం, సూర్యాపేట సహా పలు ప్రాంతాల్లో పర్యటించారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు నేతలు వరద బాధితుల పరామర్శకు వెళ్లారు. పార్టీ శ్రేణులు ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ప్రజాప్రతినిధులే కాకుండా పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల భ్యులు సహాయ చర్యల్లో మమేకమవుతున్నారు.ఖమ్మం కరుణగిరి రాజీవ్ గృహకల్ప, వేంకటేశ్వరనగర్, కాలువొడ్డు, బొకలగడ్డ తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రులు, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు వరద బాధితులను పరామర్శించారు. పార్టీ తరఫున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తమ వద్దకు వచ్చిన బీఆర్ఎస్ నేతల ఎదుట బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఖమ్మం వెంకటేశ్వరనగర్ కాలనీలో కిరాణా దుకాణ యజమాని బసవేశ్వరరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. 'వరద నష్టం రూ.8 లక్షల వరకూ ఉంటుంది. మమ్ములను ఆదుకోండయ్యా' అని వారు వేడుకున్నారు. అక్కడి నుంచి బురదలోనే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముందుకు సాగుతుండగా తల్లాడ మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు ఎదురుకాగా, వారితో హరీశ్‌రావు ముచ్చటించారు. అక్కడి నుంచి ఉగ్గుబాలకృష్ణ %-% రాజ్యలక్ష్మి ఇంట్లోకి వెళ్లి బురదలో ఉన్న దుస్తులు, సామగ్రిని పరిశీలించారు. రాజ్యలక్ష్మి భుజాన సబితా ఇంద్రారెడ్డి చేయివేసి ఓదార్చారు. ఖమ్మంరూరల్ మండలం రాజీవ్ గృహకల్ప కాలనీలో బీఆర్ఎస్ నాయకులు గంటన్నరపాటు పర్యటించారు. తమ ప్రాంతాలకు ముఖ్యమంత్రి వచ్చి కనీసం పలకరించలేదని వాపోయారు.





# ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదగాలి

- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్
- పోలీసుల ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డుల మెగా జాబ్ మేళా.
- 300 మంది అభ్యర్థులు హాజరు.
- జిఎంఆర్, రక్ష సంస్థల నందు ఉద్యోగ అవకాశాలు



**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:**ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో ఆదిలాబాద్ పట్టణంలోని సెంట్రల్ గార్డెన్ నందు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ జాబ్ మేళా లో జిఎంఆర్ సంస్థ రక్ష సంస్థ వారి సహకారంతో టెన్త్ పాస్ అయిన పురుషులు మహిళలకు సెక్యూరిటీ గార్లుగా అవకాశాలు అందించడం జరుగుతుంది. వీటిని సద్వినియోగం చేసుకొని ఒక నెల రోజులపాటు శిక్షణను తీసుకొని జిఎంఆర్ సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న ప్రముఖ ఎయిర్ పోర్టులు, షిప్పింగ్ యాడ్లు, కంపెనీల నందు సెక్యూరిటీ గార్డులుగా విధులను నిర్వర్తించవలసి ఉంటుంది. ఈ జాబ్ మేళా నందు దాదాపు 500 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. వివిధ ప్రాంతాల ప్రజలతో ఉద్యోగాలు నిర్వహిస్తూ ఉండడం వల్ల, రకరకాల ఉద్యోగాలను చేస్తూ ఉండడంవల్ల ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం వేసి చూడకుండా వచ్చిన ప్రైవేటు రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పి ఆపరేషన్ బి సురేందర్ రావు, డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, కరుణాకర్, కే ఫణిదర్, శ్రీనివాస్, ఫోటో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వరద నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

**త్వరలో ధనుర్ రోడ్డు, కల్వర్టులకు మరమ్మత్తులు చేయిస్తాం**

**నదివరద పరివాహక ప్రాంతాల్లో పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులతో రికార్డు చేయించండి**

**బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి**

అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : భారీ వర్షాల వల్ల నది పరివాహక ప్రాంతాల్లో పంట నష్టం జరిగితే తక్షణమే వ్యవసాయ అధికారుల దగ్గరికి వెళ్లి నష్టపోయిన రైతు నష్టపోయిన పంట వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు.బోథ్ మండలంలోని ధన్నూర్ బి వాగు ప్రవాహానికి కోతకు గురైన కల్వర్టులను, రోడ్డును పరిశీలించారు చరవాణి ద్వారా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలిపిన వెంటనే వర్షాలు తగ్గుముఖం పట్టగానే నూతన కల్వర్టుల మంజూరు, రెండు లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్మ వినయ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాళ్ళ ఇంద్రారెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ అబుద్, నితిన్, సోయల్ తదితరులు పాల్గొన్నారు

# వర్షం దాటికి కుప్ప కూలిన నిరుపేద రాలి ఇళ్ళు

**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లాలో గత మూడు



రోజులుగాజోరుగాఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షం దాటికి బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన ఒక నిరుపేదరాలు చిలుకూరి రుక్మా బాయి ఇళ్ళు కుప్పకూలీ పూర్తిగా ధ్వంసం అయి నిలువ నీడలేకుండా అయినది.అందులో ఉన్న మొత్తం సామాగ్రి పనికి రాకుండా పోయినదని ఆమెవాపోయారు. కేవలం వృద్ధాప్య పింఛన్ తప్ప ఆమెకు స్థిర,చర ఆస్తులు ఏమి లేవు ఈ ఒక ఇళ్ళు తప్ప అదికూడా కూలిపాయే తన దీన స్థితికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె సహాయం కోసం ఎదురు చూస్తోంది.

# ఆదివాసీ సంప్రదాయలో భోడ్గా పండుగ



**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదిలాబాద్ గ్రామీణ మండలం లోని పందిరిలోద్దిలో పొలాల రెండో రోజున భోడ్గా,భడ్గా,లేదా భోడ్గ్యా పండుగను ఎంతో ఘనంగా జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా షెకు పటేల్ మాట్లాడుతూ భోడ్గా అనగా జగెయ్ మతరి జగెయ్ భోడ్గా విషజ్వరాలు పోవాలని పండుగ అని అర్థం. ప్రొద్దున్నే ఐదు గంటల సమయంలో ఊరి నుంచి ఈగలు దోమలు, జ్వరాలు వెళ్ళి పోవాలని గుమ్మాలకు అలంకారించిన మోదుగ కొమ్మలను వెదురు బడగ పట్టుకోని ప్రోద్ధనే ఇంట్లో, వాకిట్లో దోమలను ఈగలను బయటికి తరుముకుంటూ మాకి మాచ్చర్ లేజోరే భడ్గ్యా జగెయ్ అని ఐదు సార్లు అనుకుంటూ వాటిని బయటికి తరమెస్తారు. అదే రోజు గ్రామ పటేల్ ఆధ్వర్యంలో మేక పోతు కోసి పోగులు వేసి అందరికీ పంచి ఈ పండుగను వర్షాలు సరిగా కురవాలని రైతులు లాభాలు పొందాలని పూజించారు జరుపుకుంటారు. ముఖ్యంగా ఈ పండుగ మటన్ కూరతో భోజనం చేసి జరుపుకుంటారు. ఈ సందర్భంగా మహాజన్ సిడం కృష్ణ దేవేరి రావు సాయికుమార్ జంగు తదితరులు ఉన్నారు.



## మారుమూల గిరిజన గ్రామాలలో

# పర్యటించిన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** బోథ్ మండలం కంటేగాం,బాబెర తండా, మర్లపల్లి గ్రామాలలో పర్యటించి భారీ వర్షానికి నష్టం నికి గురైన నిరుపేద కుటుంబం దత్తు ఇల్లు పూర్తిగా కూలినందున తక్షణమే ఆర్థిక సహాయం కింద మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్ 5000 ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు వారికి ధైర్యం చెబుతూ వెంటనే స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చి నష్టపరిహారాన్ని తక్షణమే వచ్చే విధంగా చేయాలని అధికారులతో మాట్లాడారు అనంతరం నక్కలవాడ వాగు వద్దకు వెళ్లి స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేతృత్వంలో బ్రిడ్జి యొక్క ప్రతిపాదనలు పంపడం జరిగింది. త్వరలోనే పనుల నిర్మాణము చేపట్టుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం రైతులతో టీ తాగుతూ ఆయన మాట్లాడుతూ రైతులు ఇప్పటివరకు రుణమాఫీ, రైతుబంధు రాలేదని వాపోయారు. కెసిఆర్ హయాంలో రైతులు ఎంతో ఆనందంగా ఉండే వాళ్ళమని తెలిపారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, బొడ్డు శీను, దేవేందర్ రెడ్డి, ఆడే బాబు సింగ్, కాశినాథ్, సురేష్ సర్పంచ్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించినబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: ఆదిలాబాద్ జిల్లా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం రోజు వాగులు దాటి నష్టపోయిన పంట పొలాలను పరిశీలన చేశారు. వరదలో రైతులు పూర్తిగా అతివృష్టి తో దెబ్బతిన్నారు. ఆయన (రైతు )కోలుకోలేని స్థితి ఈ ప్రకృతి విలయం కలిగించిది. రైతు ఋణం సరిగా అమలు కాక రైతులు అప్పుడు అప్పులు చేశారు. రైతు బందు అయితే ఇదివరకు రాలేదు. రైతులు నీళ్ళల్లో నిండా మునిగినంకనా రైతు భరోసా కల్పించేది అని ఎమ్మెల్యే విమర్శలు చేశారు.రైతులకు వారి పంటలు వర్షాల దాటికి నష్టపోయిన%శీ%దున ప్రతీ రైతుకు ఎకరానికి 40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.గత మూడు రోజుల నుంచి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు బోథ్ నియోజకవర్గంలోని భీంపూర్ మండలంలోని అర్లి గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించి వరద ప్రవాహిత ప్రాంతాల్లో నష్టపోయిన ఇండ్లను, పెన్గంగనది వాగు దాటి కొట్టుకుపోయిన పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి డిమాండ్ లను తెలుసుకొని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ. 40 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీలైనంత త్వరగా అధికారులు రైతుల వివరాలు సేకరణ చేసి నివేదిక అందజేయాలని అన్నారు. తమ కోసం గంగ వాగును సైతం లెక్క చేయకుండా పంటను చూడడానికి వచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను గ్రామస్తులు అభినందించారు.ఆయన వెంట కార్యకర్తలు, రైతులు ఉన్నారు.



# మానవత దృక్పథాన్ని చాటిన ఫడ్ మారుతి

**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** బజార్ హత్నూర్ మండలంలోని భూతాయి బి గ్రామానికి చెందిన ఫడ్ మారుతి మానవతా దృక్పథంతో వరద బాధితులను ఆదుకున్నారు. ఇటీవల ఈడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలలో మహురే కీర్బా గ్రామం భూతాయి బి పురాతన ఇల్లు కూలిపోయి తను సర్వస్వం కోల్పోవడం జరిగింది అయితే గత రెండు రోజులుగా ఆ కుటుంబాన్ని రెండు పూటల భోజనాలు పెడుతూ ఈరోజు వారికి కిరణ సామాన్లు కూడా అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నూర్ సింగ్ రెవెన్యూ అసిస్టెంట్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు ఇట్టి కుటుంబానికి తాత్కాలికంగా నివాసం పాఠశాలలోని ఓ గదిలో తాసిల్దార్ జి శంకర్ ఏర్పాటు చేయడంతో ఆ కుటుంబం సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు



# మున్నేరు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**మధిర, సెప్టెంబర్ 03(డైలీ రిపోర్ట్):** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం, పండ్రేగుపల్లి గ్రామాలలో మున్నేరు వరద ముంపు ప్రాంతాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు. న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వరద నీరు వచ్చిన ఇండ్లను పరిశీలించి వారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధైర్యం చెప్పారు. పండ్రేగుపల్లి లో మున్నేరు కరకట్ట తెగి ఇండ్లలోకి నీరు వచ్చిన డబుల్ బెడ్ రూమ్ కాలనీని సందర్శించారు. పండ్రేగుపల్లి లో వర్షాలకు దెబ్బతిని కూలిపోయిన వజీర్ పాషా రేకుల ఇంటిని పరిశీలించి బాధితులకు మనోధైర్యం చెప్పారు.పండ్రేగుపల్లి లో కరకట్ట తెగి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. వరద ముంపు బాధితులకు తక్షణ సాయం కింద నిత్యవసర సరుకులను అందజేయాలని తహసిల్దార్ కరుణాకర్ రెడ్డిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రాథమికంగా పంట నష్టం అంచనాలు తయారుచేసి నివేదిక పంపాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు.





## మొకిలా గేటెడ్ కమ్యూనిటీలకు వరద సమస్యలపై సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య

**శంకరపల్లి సెప్టెంబర్ 3: (డైలీ రిపోర్ట్):** శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారీ వర్షాల కారణంగా మోకిలా గేటెడ్ కమ్యూనిటీ వరదల సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మరియు ఆర్డీవో సాయిరాం హాజరు కావడం జరిగింది,ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ ఇకముందు వర్షం వచ్చిన సమస్య లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ,ఎంపీడీవో, హెచ్ఎండీఏ అధికారులు,మున్సిపల్ కమిషనర్, పోలీసులు పాల్గొన్నారు...

## మంగళగిరి నీట మునిగితే లోకేష్ హైదరాబాద్ లో ఎంజాయ్ చేస్తున్నారు: మాజీమంత్రి రోజా



**ఆంధ్రప్రదేశ్, సెప్టెంబర్ 03(డైలీ రిపోర్ట్):** ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. విజయవాడ నగరం సింగ్ నగర్ లో వరద బాధితులు ఇప్పటికీ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలంగా మారిన విజయవాడలో ప్రజల కష్టాలను చూసి గుండె తరుక్కుపోతుందన్నారు మాజీ మంత్రి ఆర్కే రోజా.చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు వరదల్లో చిక్కుకుపోయి అవస్థలు పడుతున్నారని.. కనీసం పసిబిడ్డలకు పాలు కూడా అందలేదన్నారు. ప్రజలు ఇన్ని కష్టాలు పడడానికి, ఇంతమంది ప్రాణాలు పోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని మండిపడ్డారు రోజా. బాధితుల మాటలు వింటుంటే నాలుగు రోజుల నుండి వాళ్ళు ఎంత నరకం అనుభవించారో అర్థం అవుతుందన్నారు. వర్షాలపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కనీస భోజనం అందించడంలో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమయ్యారని దుయ్యబట్టారు. మంగళగిరి నీట మునిగితే లోకేష్ హైదరాబాద్ లో ఎంజాయ్ చేస్తున్నారని.. ఇప్పటికైనా ప్రజలను కాపాడాలని కోరారు. చంద్రబాబు ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలోనే ఇంత పెద్ద విపత్తు వచ్చినా.. ప్రజలను ఆదుకోలేకపోయారంటే ఇది ముమ్మాటికి ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనన్నారు.




## సరూర్ నగర్-కారుణ్య సేవా సమితిలోని-పిల్లలకు-స్కూల్ బుక్స్-స్టేషనరీ-స్కూల్ బ్యాగ్ లు-లంచ్ బాక్సలు వితరణ చేసిన హైందవశక్తి

శంకర్పల్లి సెప్టెంబర్ 3: (డైలీ రిపోర్ట్): "హైందవశక్తి" తెలంగాణా రాష్ట్ర-సేవా విభాగం వారి ఆధ్వర్యంలో, వ్యవస్థాపక అధ్యక్షులు శేడింబి ప్రసాద్ సారధ్యంలో, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, చంపాపేట్ లో ఉన్న ""కారుణ్య సేవా సమితి""లోని పిల్లలకు శనివారం నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, స్టేషనరీ, లంచ్ బాక్స్ లు,వాటర్ బాటిల్స్ మొ!!వి దాతల సహాయ సహకారాలతో వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాకు తమ సహాయ సహకారాలు అందించిన దాతలు అందరికీ మన "హైందవశక్తి" ప్రత్యేక కృతజ్ఞతాభి వందనాలు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించటంలో కీలక పాత్ర పోషించిన "హైందవశక్తి" ఫుల్ టైమర్ మెండి.స్వప్న ట్రాన్సిలేటర్ మెండి. పంకజ్ కృష్ణ మెండి లక్షన్వేష్ కృష్ణగార్ల కృషి ఎంతైనా అభినందనీయం.

## తెలంగాణలో భారీ వర్షాలు.. రంగంలోకి రాములమ్మ!




తెలంగాణ సెప్టెంబర్ 03(డైలీ రిపోర్ట్): తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. తెలంగాణలో రానున్న మరో రెండు రోజులపాటు చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలపై స్పందిస్తూ సూచనలు చేశారు కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి. ఈ మేరకు ఆమె ట్వీట్ చేస్తూ.. " ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నేలలు భారీ వర్షాలు, వరదలతో తల్లడిల్లుతున్నయి . బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాలతో పాటు మన వంతుగా అప్రమత్తతతో ఉండాలి. మనము, మన కుటుంబాలు, మన ఇరుగుపొరుగువారు ప్రమాదాల బారిన పడకుండా ఈ కింద తెలిపిన సూచనలు పాటిద్దాం- అందరం భద్రంగా ఉండేలా చూసుకుందాం.

1) కరెంటు స్తంభాలను,విద్యుత్ వైర్లను,ట్రాన్స్ ఫార్మర్లను తాకకండి. 2) మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను చూసుకుని నడవండి. 3) ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లకండి. 4) వ్యవసాయ క్షేత్రాలు, ఆ పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్త. 5) పాత గోడలు, పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తు జాగ్రత్త తీసుకోండి. 6) అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళకండి" అని సూచించారు రాములమ్మ.

# పరిధిలోని గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం..
# ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్..!

**హైదరాబాద్ సెప్టెంబర్ 3(డైలీ రిపోర్ట్):** ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాలను సమీప మున్సిపాలిటీలలో విలీనం చేస్తూ ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. తక్షణమే అమల్లోకి రానుంది ఈ గెజిట్ నోటిఫికేషన్. మేడ్చల్ మున్సిపాలిటీలోకి పూడూర్, రాయలపూర్ గ్రామాలు%ౌ% దమ్మాయిగూడా మున్సిపాలిటీలోకి కీసర, యదగిర్ పల్లి, అంకిరెడ్డిపల్లి, చిర్యాల, నర్సంపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు రానున్నాయి. పోచారం మున్సిపాలిటీలోకి బోగారం, గోధుమకుంట, కరీంగూడా, రాంపల్లి దయరా, పోచారం మున్సిపాలిటీలోకి వెంకటాపూర్, ప్రతాప సింగారం, కొర్రెముల, కాచవానిసింగారం, చౌదరిగూడ చేరుతాయి.అలాగే ఘట్కేసర్ మున్సిపాలిటీలోకి అంకుశపూర్, ఔషాపూర్, మందారం, ఎదులాబాద్, ఘనపూర్, మఠిప్యాల్ గూడ, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోకి మునిరాబాద్, గౌడవెల్లి, తుంకుంట మున్సిపాలిటీలోకి బొంరాస్ పేట, శామిర్ పేట, బాబాగుడా గ్రామాలు వస్తాయి. అమీన్పూర్ మండల పరిధిలోని ఐలాపూర్, ఐలాపూర్ తండా, కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, దాయర, సుల్తాన్పూర్ గ్రామాలు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోకి వస్తాయి. ఇక పటాన్చెరు మండల పరిధిలోని పాటి, కర్ధనూరు, ఘనపూర్, పోచారం, ముత్తంగి గ్రామాలు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోకి విలీనం కానున్నాయి. దీంతో మున్సిపల్ అధికారుల చేతుల్లోకి పంచాయతీల రికార్డులు వస్తాయి. ఈ విషయంలో డినోటిఫై చేస్తూ పంచాయతీరాజ్ శాఖ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.



R.N.I. No. TELMUL/2016/73158 [Price : Rs. 12-00 Pa
HSE No. 1051/2023-2025

తెలంగాణ రాజపత్రము

THE TELANGANA GAZETTE
PART IV-B EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY

No. 3] HYDERABAD, MONDAY, SEPTEMBER 2, 2024

TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

The following is the authoritative text in English Language of the Ordinance promulgated by the Governor on the 31st August, 2024 being published under article 348 (3) of the Constitution of India for general information:-

TELANGANA ORDINANCE No. 3 OF 2024


Promulgated by the Governor in the Seventy-Fifth Year of the Republic of India.

AN ORDINANCE FURTHER TO AMEND THE TELANGANA MUNICIPALITIES ACT, 2019.

Whereas, the Government envisioned to come up with a suitable administration structure for the entire region within Outer Ring Road /overlapping Outer Ring Road / areas nearer to outside Outer Ring Road, which are having

[1]

O. 108 [RSN]



## వరద ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన మైనంపల్లి

**మెదక్ సెప్టెంబర్ 03 (డైలీ రిపోర్ట్):** మెదక్ నియోజకవర్గంలో సీనియర్ నాయకులు హనుమంతరావు ,యువ నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ విస్తృతంగా పర్యటించి అటు అధికారులకు ఆదేశాలు,ప్రజల్లో విశ్వాసం కల్పించి సహాయ సహకార కార్యక్రమలకు హామీ నిచ్చారు.చిన్న శంకరంపేట్ మండలంలో కుంగిన బ్రిడ్జి ని పరిశీలించిన రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు హావేలి ఘనుపూర్ మండలంలోని చెరువులు ,తెగిన కట్టలని పరిశీలించి మరమ్మతులు కి ఆదేశించిన ఎమ్మెల్యే రోహిత్ రావు .






Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707